## 17 ఏళ్ళ తర్వాత చెపాక్‌లో విజయం.. డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీ అదిరిపోయే స్టెప్పులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హవా కొనసాగుతుంది. తొలి రెండు మ్యాచ్ ల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ ను వారి సొంతగడ్డపైనే చిత్తు చేసిన ఆర్సీబీ.. శుక్రవారం (మార్చి 28) చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో చెపాక్ లో జయభేరి మోగించింది. 17 ఏళ్ళ తర్వాత చెపాక్ లో బెంగళూరు జట్టు విజయం సాధించడం విశేషం. చివరిసారిగా 2008 లో ద్రావిడ్ కెప్టెన్సీలో చెన్నైలో ఆర్సీబీ నెగ్గింది. ఆ తర్వాత 17 ఏళ్లలో ఆ జట్టుకు చెన్నై గడ్డపై పరాజయాలే పలకరించాయి. అయితే ఎట్టకేలకు రజత్ పటిదార్ కెప్టెన్సీలో బెంగళూరు నెగ్గింది. ఈ మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్ లో బెంగళూరు జట్టు సెలెబ్రేషన్స్ ఓ రేంజ్ లో సాగాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ డ్యాన్స్ హైలెట్ గా మారుతుంది. రన్ ఇట్ అప్ అనే పాటకు తనదైన శైలిలో స్టెప్పులు వేశాడు. కోహ్లీ డ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. ఈ మ్యాచ్ లో కోహ్లీ 30 బంతుల్లో 31 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. పతిరానా బౌలింగ్ లో వెంటవెంటనే సిక్సర్, ఫోర్ కొట్టి సత్తా చాటాడు. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 50 రన్స్ తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు

దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 196/7 స్కోరు చేసింది. తర్వాత చెన్నై 20 ఓవర్లలో 146/8 స్కోరుకే పరిమితమైంది. దీంతో ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలు సాధించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 4 పాయింట్లతో టాప్ లో ఉంది. ఆర్సీబీ తమ తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 2 న గుజరాత్ టైటాన్స్ పై ఆడుతుంది. బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

## సండే ఒకటే మ్యాచ్.. లక్నో, KKR మ్యాచ్ జరిగేది ఆ రోజే.. వేదిక ఎక్కడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ఆదివారం అంటే క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ కిక్. ఆ రోజు రెండు మ్యాచ్ లు ఉండడంతో అభిమానులు తెగ ఎంజాయ్ చేస్తారు. అయితే రేపు కాకుండా రానున్న ఆదివారం.. అనగా 2025, ఏప్రిల్ 6న కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య జరగనున్న మ్యాచ్ లో చిన్న మార్పు చేశారు. ఆ రోజు జరగాల్సిన మ్యాచ్ ను ఏప్రిల్ 8 కి వాయిదా వేశారు. కొన్ని రోజుల క్రితం వేదికలో మార్పు చేసి అదే రోజు నిర్వహించిన బీసీసీఐ.. తాజాగా వేదిక మార్చకుండా డేట్ ఒక్కటే మార్చారు.దీని ప్రకారం ఏప్రిల్ 6 న జరగాల్సిన కేకేఆర్, లక్నో మధ్య మ్యాచ్ ఏప్రిల్ 8 న మధ్యాహ్నం 3:30 నిమిషాలకు జరుగుతుంది. ఏప్రిల్ 6 న ఒకటే మ్యాచ్ జరగనుంది. హైదరాబాద్ వేదికగా ఉప్పల్ లో సన్ రైజర్స్, గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది. సాయంత్రం 7:30 లకు ఈ మ్యాచ్ జరగనుంది. మంగళవారం (ఏప్రిల్ 8) మాత్రం రెండు మ్యాచ్ లు ఉంటాయి. మధ్యాహ్నం కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య మ్యాచ్.. సాయంత్రం చండీఘర్ వేదికగా చెన్నై పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ లు జరుగుతాయి.

**ఈ ఒక్క మ్యాచ్ కే షెడ్యూల్ లో మార్పు ఎందుకు..?**

ఐపీఎల్ షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ కోల్?కతాలోని ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్?లో జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ ఉన్న రోజే (ఏప్రిల్ 6) శ్రీరామ నవమి పండుగ ఉంది. శ్రీరామ నవమి సందర్భంగా ప్రతి యేటా కోల్?కతాలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తారు. పండుగ రోజున పశ్చిమ బెంగాల్ అంతటా దాదాపు 20వేలకు పైగా ఊరేగింపులు నిర్వహించే అవకాశం ఉంది. కోల్?కతాలో శ్రీరామ నవమి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించే అవకాశం ఉండటంతో.. అటు ఊరేగింపు వేడుకలకు.. ఇటు మ్యాచుకు బందోబస్తు ఇవ్వడం కష్టమని కోల్ కతా పోలీసులు ఐపీఎల్ మ్యాచుకు అనుమతి నిరాకరించారు.

## స్పిన్ ఆడడంలో అతడిని మించినోడు లేడు: ఆర్సీబీ స్టార్ ఓపెనర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ లో స్పిన్ ఆడగలిగే సామర్థ్యం చాలా కొద్ది మందికే ఉంటుంది. ఫాస్ట్ బౌలర్లను అలవోకగా ఆడేసే బ్యాటర్లు స్పిన్ కు మాత్రం తలవంచుతారు. కానీ కొంతమంది క్రికెటర్లు మాత్రం ఫాస్ట్ బౌలింగ్ తో పోల్చితే స్పిన్ అద్భుతంగా ఆడతారు. ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ లో హెన్రిచ్ క్లాసన్, నికోలస్ పూరన్, శివమ్ దూబే, రజత్ పటిదార్ లాంటి ఆటగాళ్లు స్పిన్ అలవోకగా ఆడేస్తారు. ప్రపంచ టాప్ స్పిన్నర్ అయినా వీరు అలవోకగా ఆడేస్తారనే పేరుంది. తాజాగా ప్రపంచ క్రికెట్ లో స్పిన్ ఎవరు బాగా ఆడతారో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓపెనర్ ఫిల్ సాల్ట్ చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ పై శుక్రవారం (మార్చి 28) జరిగిన మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 50 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. చెపాక్ లో 2008 తర్వాత ఆర్సీబీ తొలి సారి చెన్నైపై గెలిచింది. ఈ మ్యాచ్ తర్వాత ఆర్సీబీ స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ తమ జట్టు కెప్టెన్ రజత్ పటిదార్ గురించి మాట్లాడాడు. “ పటిదార్ కెప్టెన్సీ అద్భుతం. అతనిలా స్పిన్ ఆడే ఆటగాడిని నేను ప్రపంచ క్రికెట్ లో ఇప్పటివరకు చూడలేదు. ఒత్తిడిలోనూ చాలా ప్రశాంతంగా ఉండగలదు. సమయానికి తగ్గట్టుగా తెలివిని ప్రదర్శిస్తాడు”. అని సాల్ట్ అన్నాడు. ఈ మ్యాచ్ లో పటిదార్ 32 బంతుల్లోనే 51 పరుగులు చేసి ఆర్సీబీ టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆల్‌రౌండ్ షోతో చెలరేగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. ఐపీఎల్‌లో రెండో విజయాన్ని సాధించింది. కెప్టెన్ రజత్ పటిదార్ (32 బాల్స్‌లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 51), ఫిల్ సాల్ట్ (32), విరాట్ కోహ్లీ (31) రాణించడంతో.. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 50 రన్స్ తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 196/7 స్కోరు చేసింది. తర్వాత చెన్నై 20 ఓవర్లలో 146/8 స్కోరుకే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (41) టాప్ స్కోరర్. ధోనీ (30 నాటౌట్), జడేజా (25) ఫర్వాలేదనిపించారు. రజత్ పటిదార్ కు ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు లభించింది.

# అక్కడ సమంతకంటే కీర్తి బెటర్ గా!



అలయ ఎఫ్ స్టైలిష్ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు

బాలీవుడ్ లో సమంత కంటే కీర్తి సురేష్ బెటర్ గా కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుందా? వచ్చిన అవకాశాల్ని తెలివిగా ఒడిసి పట్టుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే అనిపిస్తుంది. సమంత బాలీవుడ్ ప్రయత్నా లు గురించి తెలిసిందే. మూడేళ్లగా హిందీ అవకాశాల కోసం సీరియస్ గా ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఇంత వరకూ ఒక్క సినిమాకి కూడా సైన్ చేయలేదు. కేవలం మూడు హిందీ వెబ్ సిరీస్ లు తప్ప ఇంత వరకూ ఒక్క సినిమా కి కూడా కమిట్ అవ్వలేదు.హైదరాబాద్ నుంచి ముంబైకి షిఫ్ట్ అయిన దగ్గర నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. స్టార్ హీరోలతో మంచి ర్యాప్ కూడా ఉంది. బడా నిర్మాణ సంస్థలతోనూ మంచి పరిచయాలున్నాయి. కానీ సమంత వెనుక ఏం జరుగుతుందో ఏమోగానీ సినిమా ఛాన్సులైతే రాలేదు అన్నది వాస్తవంగానే కనిపిస్తుంది. ఆమె కంటే బెటర్ గా కీర్తి సురేష్ కనిపిస్తుంది. కీర్తి సమంత తర్వాతే హిందీ ప్రయత్నాలు మొదలు పెట్టింది.ఇప్పటికే హిందీలో ‘బేబిజాన్’ అనే సినిమా కూడా చేసింది. అందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. సినిమా సక్సెస్ అయితే కళావతికి కెరీర్ అక్కడ మరింత స్పీడందుకునేది. అలాగని అవకాశాలకు దూరం కాలేదు. ‘అక్కా’ అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఇప్పుడు ఏకంగా రాక్ స్టార్ రణబీర్ కపూర్ కి జోడీగా నటించే ఛాన్సే అందుకుంది. %-%రామాయణం%-% తర్వాత రణబీర్ కపూర్ నటించనున్న చిత్రంలో హీరోయిన్ గా కీర్తి సురేష్ ని ఎంపిక చేసారు.ఆ ప్రాజెక్ట్ వివరాలు ఇంకా బయటు రాలేదు గానీ కీర్తి ఎంట్రీ మాత్రం కన్ఫమ్ అయింది. వీటితో పాటు కొన్ని కొత్త సినిమాలకు సంబంధించి స్టోరీలు కూడా వింటట. కీర్తి బాలీవుడ్ ప్రయత్నాలు మొదలు పెట్టిన ఏడాదిలోనే ఇదంతా జరగడం విశేషం. అయితే కీర్తికి ఆంటోని తట్టిల్ ని పెళ్లి చేసుకోవడం కూడా కలి సొచ్చిందిగా కనిపిస్తుంది. వివాహం అనంతరం మంచి ప్రాజెక్ట్ ల్లో అవకాశాలు అందుకుంటుంది.



ఇటీవల జరిగిన ఈవెంట్‌లో చిత్రాంగద సింగ్ ఎరుపు రంగులో కాలిపోయింది





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com